# బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలు సంతోషం

**● మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**




పాట్ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

మారేడ్‌పల్లి/ బన్సీలాల్‌పేట్, నవంబర్ 18: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి నగరంలో స్థిరపడిన వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తుందని చెప్పారు. సనత్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మోండా మార్కెట్‌లోని పాట్ మార్కెట్‌లో పాట్ మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన దివాలి సమ్మేళన్ కార్యక్రమానికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. అన్ని రకాల వ్యాపారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ వ్యాపారాలు జరుపుకుంటున్నారని చెప్పారు. రాష్ట్రంలో అన్ని రకాల వనరులు, సౌకర్యాలు ఉన్న కారణంగా పెద్ద ఎత్తున పరిశ్రమల ఏర్పాటు కు అనేక సంస్థలు ముందుకొస్తున్నాయని, లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల వద్దకు వచ్చే కాంగ్రెస్ , బీజేపీ పార్టీల మాయ మాటలను నమ్మి మోసపోవద్దని కోరారు. 50 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో జరిగిందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల విద్యుత్ సరఫరా జరగుతుందని, ఎలాంటి ఆటంకాలు లేకుండా పరిశ్రమలు పని చేస్తున్నాయని తెలిపారు. తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానాకి కృషి చేస్తూ వస్తున్నానని తెలిపారు. సనత్‌నగర్‌లో కోట్ల రూపాయాల నిధులతో ఎంతో అభివృద్ధి చేశానని మరో సారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, పాట్ మార్కెట్ జ్యూవెల్లరీ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ సర్మాల్ జైన్, రాష్ట్ర పాన్ బ్రోకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పర్సమాల్ రాక, జైన్‌సేవా సంఘ్ అధ్యక్షుడు యోగేశ్ సింఘి, మనీశ్ అగర్వాల్, ప్రతినిధులు జగదీశ్, ప్రసాద్ వర్మ, ఉత్తమ్ సింగ్ పాల్గొన్నారు.




జీవైఆర్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీవాసులతో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**తలసానికి పలు సంఘాల మద్దతు..**

గాంధీనగర్ కాలనీ సంక్షేమ సంఘం, దేవీనగర్ సంక్షేమ సంఘం, హ్యాబిటెట్ ఎలైట్ అపార్ట్‌మెంట్ వాసులు, జీవైఆర్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీ, పీఎస్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కాలనీ, అరుణ్‌జ్యోతి కాల నీ సంఘాలు బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఆహ్వానించి, ఘనంగా సన్మానించారు. తమ కాలనీ, అపార్ట్‌మెంట్ అభివృద్ధికి సహకరించిన తలసానికి తాము తప్పకుండా మద్ద తు ఇస్తామని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ కాలనీలలో నివసించే విద్యావంతులు ఎన్నికల రోజున తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకొని, కారు గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలని అన్నారు. కాలనీలో ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, ఎల్లప్పుడు తాను ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన బోయిగూడ యువకులు**

న్యూబోయిగూడకు చెందిన ఆర్.ఆకాశ్ ఆధ్వర్యంలో 25 మంది యువకులు శనివారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. యువతకు తాము అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తామని, ఎలాంటి అవసరం ఉన్నా నేరుగా వచ్చి తనను కలువ వచ్చని ఆయన వారితో అన్నారు.



వృద్ధులతో మాట్లాడుతున్న మంత్రి తలసాని



మంత్రి తలసాని సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు



చాచానెహ్రూనగర్ వాసులతో మాట్లాడుతున్న మంత్రి తలసాని



బన్సీలాల్‌పేటలో మంత్రి తలసానికి హారతి ఇస్తున్న మహిళలు

## గౌడ సంఘం మద్దతు..



సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు సనత్‌నగర్ గౌడ సంఘం ప్రతినిధులు తమ మద్దతు పలికారు. సనత్‌నగర్ ఎస్ఆర్‌టిలోని కోవెల్స్ స్కూల్ గ్రౌండ్ సమీపంలోని సంఘం కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున విచ్చేసిన గౌడ సంఘం ప్రతినిధులు బీఆర్ఎస్‌కు తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గౌడ కులస్థుల ప్రయోజనాలకు కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ఆనంద్‌గౌడ్ తలసానిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మీరెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు, గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. **– అమీర్‌పేట్, నవంబర్ 18**

## ఆచరణ సాధ్యం కాని హామీలతో వస్తున్నారు



ఆచరణకు ఎంత మాత్రం సాధ్యం కాని హామీలు, బూటకపు వాగ్దానాలతో వస్తున్న పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. అమీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ ఎన్. శేషుకుమారి నేతృత్వంలో ఎస్ఆర్‌టీ లోకాస్ట్ కాలనీకి చెందిన బీజేపీ నాయకులు శేఖర్, శ్రీనివాస్, అబ్దుల్ వహీద్, రషీద్, వెంకట్ యాదవ్, నవీన్, నూతన్‌లు బీఆర్ఎస్‌లో చేరేందుకు శనివారం ఉదయం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఆయన నివాసంలో కలిశారు. పార్టీలో చేరుతున్న వారికి తలసాని కండువాలు కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ అమీర్‌పేట్ ప్రధాన కార్యదర్శి సంతోష్ మణికుమార్ తదితరులు పాల్గొన్నారు. **– అమీర్‌పేట్, నవంబర్ 18**

## మంత్రి తలసానికి మద్దతుగా ప్రచారం..



మోండా డివిజన్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు మద్దతుగా స్థానిక మాజీ కార్పొరేటర్ ఆకుల రూప ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబమూర్తినగర్, గ్యాస్ మండి బస్తీలో మహిళ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు భవాని, అనిత, సువర్ణ, చిత్రలేఖ పాల్గొన్నారు. **– మారేడ్‌పల్లి, నవంబర్ 18**

## నేడు వయోధికుల ఆత్మీయ సభ

అమీర్‌పేట్, నవంబర్ 18 : ఎస్ఆర్‌నగర్ వయోధికుల మండలి ఆధ్వర్యంలో 19వ తేదీ ఆదివారం సాయంత్రం ఆత్మీయ సభ జరుగుతుందని మండలి అధ్యక్షుడు మాణిక్‌రావు పాటిల్, సలహాదారు కాసాని సహదేవ్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఆర్‌నగర్ వయోధికుల మండలి కార్యాలయాన్ని తన నిధులు వెచ్చించిన సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు ఎన్నికల్లో మద్దతు పలికేందుకు వయోధిక పౌరులంతా కలిసి తలసానితో జరిగే ఆత్మీయ సమావేశంలో తమ నిర్ణయాన్ని ప్రకటిస్తారని తెలిపారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు జరిగే ఈ ఆత్మీయ సభకు వయోధికులంతా తరలిరావాలని అన్నారు.

**గౌరవనీయులైన 2వ అదనపు జిల్లా జడ్జి కోర్టు, ఖమ్మం**

I.A.No. 3/2020
In
O.S.No. 112/2017

**బిట్వీన్ :–** మదూరి శ్రీనివాసరావు, తండ్రి : లేట్ మదూరి చంద్రయ్య, వయస్సు : 57 సం॥లు, వృత్తి : వ్యవసాయం, నివాసం : ఇ.నెం. 5–3–2, పాకబండ బజార్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా ...వాది

మరియు

1. మదూరి సబిత, వయస్సు : 30 సం।.లు, వృత్తి : గృహిణి, భర్త : కొండల్ రావు, నివాసం : ఇ.నెం. 5–3–2/1, పాకబండ బజార్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా. ...ప్రతివాది నెం.4
2. మదూరి నాగమణి, భర్త : లేటు మదూరి వెంకట నారాయణ, వయస్సు : 54 సం॥లు, నివాసం : ప్లాటు నెం. 204, సెకండ్ ఫ్లోర్, 6వ పేజ్, కె.పి.హెచ్.బి. కాలని, నియర్ వాటర్ ట్యాంక్, హైదరాబాద్. ...ప్రతివాది నెం.6
3. గంటా అనురాధ, భర్త : గంటా ప్రసాద్, తండ్రి : మదూరి వెంకట నారాయణ, నివాసం : ప్లాటు నెం. 87, రోడ్డు నెం.6, మైత్రి నగర్, పేజ్–2, మియాపూర్, షేర్ లింగం పల్లి, హైదరాబాద్. ...ప్రతివాది నెం.8
4. గంటా ప్రసాద్, వయస్సు : 38 సం॥లు, వృత్తి : ప్రవేట్ ఎంప్లాయి, తండ్రి : సుబ్బయ్య, నివాసం : ప్లాటు నెం. 87, రోడ్డు నెం. 6, మైత్రి నగర్, పేజ్–2, మియాపూర్, షేర్‌లింగంపల్లి, హైదరాబాద్....ప్రతివాది నెం.9
5. గంటా కుషాశ్రీ, వయస్సు : 19 సం॥లు, వృత్తి : స్టూడెంట్, తండ్రి: గంటా ప్రసాద్, నివాసం : ప్లాటు నెం. 87, రోడ్డు నెం. 6, మైత్రి నగర్, పేజ్–2, మియాపూర్, షేర్‌లింగంపల్లి, హైదరాబాద్. ...ప్రతివాది నెం.10
6. గంటా కుషలా, వయస్సు : 23 సం॥లు, వృత్తి : స్టూడెంట్, తండ్రి: గంటా ప్రసాద్, నివాసం : ప్లాటు నెం. 87, రోడ్డు నెం. 6, మైత్రి నగర్, పేజ్–2, మియాపూర్, షేర్‌లింగంపల్లి, హైదరాబాద్. ...ప్రతివాది నెం.11
7. శిరిషా కొంగరు, వయస్సు : 34సం॥లు, వృత్తి : గృహిణి, భర్త : లక్ష్మణ్ రావు నంబూరు, నివాసం : ఇ.నెం. 7–15/63, సాయిపుర కాలని, సిద్ధార్థనగర్, దమ్మిగూడ, నాగారం, కె.వి.రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. ...ప్రతివాది నెం.24

**నోటీసు**

పైన తెలిపిన వాది, పైన తెలిపిన న్యాయస్థానం నందు పార్టీషన్ కొరకు దావా వేసినారు. అటి దావా తేది. 28–11–2023న వాయిదా ఉన్నది. కావున పైన తెలిపిన కేసులో ప్రతివాది నెం.4, 6,8,9,10,11 మరియు 24 వారు హాజరు కొరకు ఉన్నది. కావున పైన తెలిపిన ప్రతివాదులు నెం.4 నుండి 25వరకు ది. 28–11–2023న ఉ.గం. 10–30ని॥లకు పైన తెలిపిన కోర్టువారి ఎదుట హాజరు కాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మాణించబడును.

కోర్టు వారి అనుమతితో

**జి. మోజెస్ క్రిష్టపర్, నోటరీ, న్యాయవాది, ఖమ్మం**
**ఇ.నెం. 15–11–193/301, ఓం సాయి బృందావనం,**
**వి.డి.ఓస్ కాలనీ,ఖమ్మం, సెల్ : 9849128958**

ఖమ్మం.
ది.17–11–2023

## ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన

అమీర్‌పేట్, నవంబర్ 18: ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణలో విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని టీఎస్‌పీసీబీ పర్యావరణ విద్యా విభాగం ప్రాజెక్ట్ అధికారి కె. సత్తయ్య అన్నారు. శనివారం ఉదయం హబ్సీగూడలోని జ్ఞాన భారతి పాఠశాలలో రీసైకిల్ చేయలేని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్‌కు బదులుగా స్టీల్, గాజు, మట్టి, కాగితాలతో తయారు చేసిన వస్తువులను వినియోగించాలనిని, ఏటా 5 కోట్ల ప్లాస్టిక్ కవర్లు సముద్రంలోకి చేరడంతో జలచరాలకు ముప్పు తలెత్తుతోందని వివరించారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారి సత్తయ్య